


సాగునీటి ప్రాజెక్టులపై కుట్రపన్నుతూ నల్లగొండకు తీవ్ర నష్టం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 01 నవంబరు , 2026 | పేజీలు : 7

ఎల్‌నినో ప్రభావంతో
గీత కార్మికులకు గడ్డు కాలం!

ఎండలు.. నీటి ఎద్దడి.. ఉపాధిపై దెబ్బ.. ఆదుకోవాలని కార్మికుల విజ్ఞప్తి





ప్రజాపక్షం/చిట్యాలఃఎ ల్‌నినో ప్రభావంతో వాతావరణంలో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు కల్లు గీత కార్మికుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సాధారణం కంటే ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు తాటి, ఈత చెట్లపై ఆధారపడి జీవించే గీత కార్మికులకు మరిన్ని ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉంది. వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయ రంగంతో పాటు సంప్రదాయ వృత్తులపైనా పడే అవకాశం ఉంటంతో గీతా కార్మికులు ఆందోలన చెందుతున్నారు.

ఎండలతో ఆరోగ్య సమస్యలు

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదైతే, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే గీతా కార్మికులకు వడదెబ్బ, డీహైడ్రేషన్, అలసట వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఎండ తీవ్రంగా ఉండే సమయాల్లో చెట్లెక్కి కల్లు సేకరించడం ప్రాణాపాయానికి దారితీయవచ్చు. చెట్టు ఎక్కే సమయంలో శారీరక అలసట, తల తిర గటం వంటి సమస్యలు ఎదురైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అందువల్ల కార్మికుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.

గీత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలిఃగీ త పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు



వాతావరణ మార్పుల వల్ల నష్టపోయే ప్రమాదం ఉన్న గీతా కార్మికులను ప్రభుత్వం ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, వడదెబ్బ నివారణపై అవగాహన, రక్షణ పరికరాలు అందించడంతో పాటు ప్రమాద భీమా, సంక్షేమ పథకాల అమలును పటిష్టం చేయాలి. ఉపాధి దెబ్బతిన్న కుటుంబాలకు అర్హతల మేరకు ఆర్థిక సహాయం, ప్రత్నామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి.

ఏదిఏమైనా సంప్రదాయ వృత్తిని కాపాడటంతో పాటు దానిపై ఆధారపడిన కుటుంబాల జీవన భద్రతకు భరోసా కల్పించాలి. వాతావరణ మార్పులు ప్రకృతి సమస్యగానే మిగలకుండా, పేద కార్మిక కుటుంబాల జీవనోపాధికి ముప్పుగా మారకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

4లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు



ప్రజాపక్షం/కోదాడ: కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్పోరేట్ల సంస్థలకు కొమ్ముకాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం కోదాడ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1920లో ఆవిర్భవించిన ఎఐటియుసి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాడిన తొలి కార్మిక సంఘమని, కార్మికుల హక్కుల సాధనకు ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. కార్మికులు త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని రూ.26వేలకు పెంచి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు, ఔటోసోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటిపై సీలింగ్ ఎత్తివేసి కనీస పెన్షన్ రూ.పదివేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్పిఎంలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని, సివిల్ సప్లై హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, సింగరేణి నూతన బొగ్గు గనులు కేటాయించాలని, ఆటో హమాలీ వంటి అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ లతీఫ్, నాయకులు కమతం వెంకటరెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, షేక్ జానీ, సైదులు, ఎస్‌కె నాగుల కుమార్, సురేష్, రాజు, సుధాకర్ పాల్గొన్నారు.



దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ఃదే శ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. భారత ఉక్కుమనిషి, భారత తొలి ఉప ప్రధానమంత్రి, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారికి ఘనంగా నివాళులర్పించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యువకుడిగా ఉన్నప్పటి నుండే భారతదేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేశారని, మహాత్మా గాంధీ పిలుపుమేరకు స్వాతంత్ర ఉద్యమంలో, సహాయ నిరాకరణ ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్, జడ్పి సిఈఓ శిరీష, డిఎస్ఓ మోహన్ బాబు, ఆర్‌డిఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేసుల్లో కన్విక్షన్ శాతం పెంచేలా సమర్థవంతంగా పనిచేయాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ ఃకో ర్టుల్లో కేసుల విచారణలో నిందితులకు శిక్షలు పడే కన్విక్షన్ శాతాన్ని మరింత పెంచే దిశగా కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్పి పాల్గొని మాట్లాడుతూ కేసుల విచారణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి కేసులో నేర నిరూపణ జరిగేలా సంబంధిత అధికారుల మధ్య సమన్వయం ఉండాలని తెలిపారు. ప్రతి కేసులో దర్యాప్తు సమయంలో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, ఇతర కీలక పత్రాలను కోర్టులో సమర్పించే విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా దర్యాప్తు అధికారులతో కోర్టు డ్యూటీ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. విచారణ సమయంలో ప్రాసిక్యూషన్ తరఫున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమన్వయం చేసుకోవాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సూచించే అంశాలను సంబంధిత దర్యాప్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రమేష్, సీఐలు శ్రీను నాయక్, బీషన్న,సంబంధిత పోలీస్ అధికారులు,కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.





పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాపక్షం/చింతపల్లి : అర్హులైన ప్రతీ పట్టభద్రుడు వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీదేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్ళి ఓటు నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య బలోపేతానికి పునాది అని, అర్హత కల్గిన పట్టభద్రులు నిర్ణీత గడువు లోగా ఓటును నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉలుపాల శేఖర్‌రెడ్డి, పార్వతమ్మ, కృష్ణగౌడ్, సీమర్ల శ్రీను, శంకరయ్య, జగదీశ్, మధు, అంజనేయులు, రాజు, అశోక్, వెంకటయ్య, అంజయ్య పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం వరి రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. శనివారం నియోజకవర్గం లోని పలు మండలాల్లో అకాల వర్షం ధాటికి చేతి కొచ్చే దశలో ఉన్న వరి పొలాలు పూర్తిగా నేలకొరిగిన దృశ్యాలు కనిపించాయి. ఎల్లనినో ప్రభావంతో ఒక వైపు విద్యుత్ కొరత, సాగునీటి ఎద్దడి వంటి తీవ్ర సమస్యలు ఉన్నప్పటికీ రైతులు ఆరుగాలం కష్టపడి పంటలను కాపాడుకుంటూ వచ్చారు. అయితే ఈ ఆకస్మిక వర్షం కారణంగా రైతులు పడిన కష్టం మొత్తం ఒక్కసారిగా నీటిపాలైంది. పంట నేలవాలడంతో ధాన్యం రంగు మారి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ దళిత విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నూకపంగ కాశయ్య మాట్లాడారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన ప్రతీ రైతుకు ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, దళిత విభాగం నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రీయను వేగవంతం

ప్రజాపక్షం/మునగాల: అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్ లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రీయను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకునేలా కృషి చేయాలని, మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్‌బాబు, బిఆర్ఎస్ నాయకులు బొంతు మోహన్‌రావు, మొలుగూరి నాగరాజు, పవన్ నాయక్, షేక్ రంజాన్, వట్టె లింగరాజు, రెడ్డిపల్లి ముత్తయ్య, కుమ్మరి వెంకన్న, దాసరి మల్లయ్య, చల్లా వెంకటయ్య పాల్గొన్నారు.



చైతన్యం తప్పదారి పట్టొద్దు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: తెలియని విషయాన్ని తెలుసుకుని తద్వారా చైతన్యం పొందడం శుభపరిణామే అయినప్పటికీ దానిని చెడు మార్గానికి ఉపయోగించి నేరస్తుడిగా మారడం క్షమించరాని నేరమని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ విద్యార్థులకు వివరించారు. శనివారం హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అత్యవసర ఆన్‌లైన్ నెంబర్ 112 బహుళ ప్రయోజన కారి అని, ఏ శాఖకు సంబంధించిన అత్యవసర సవ అవసరమైనా ఒక్క 112 నెంబర్‌కు ఫోన్ చేసినట్లయితే ఏ శాఖకు సంబంధించిన అత్యవసర సహాయమైన వెంటనే పొందవచ్చునని అన్నారు. కేవలం బాలికలనే కాకుండా బాలురను కూడా లైంగింకంగా వేధించినట్లయితే అది ఫోక్సో చట్టం ప్రకారం తీవ్రమైన నేరమే కాకుండా శిక్షార్హమని న్యాయమూర్తి పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్టరిత్యనేరమని, బాల వివాహాలకు పాల్పడిన వారు చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదని న్యాయ మూర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, హుజూర్‌నగర్ ఎస్ఐ చలికంటి నరేష్, సర్పంచ్ యరగాని రాధా నాగరాజు, భూక్య నాగేశ్వరరావు, చెనగాని మహేష్, బాణోతు శంకర్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, న్యాయ శాఖ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.



రిటైర్మెంట్ కేవలం ఉద్యోగానికే సేవకు కాదు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఉద్యోగ విరమణ అనేది కేవలం సర్వీసు ముగియడమేనని ప్రజాసేవకు కాదని స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ మండల అధ్యక్షుడు అంబటి వీరనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఉపాధ్యాయురాలు తడక మళ్ళ నాగమణి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పదవీ విరమణ వయసుకేనని మనసుకు కాదని, విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవకు అంకితం కావాలని కోరారు. ఈ సందర్భంగా స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ మండల అధ్యక్షుడు అంబటి వీరనారాయణ మాట్లాడారు. ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందిన తర్వాత తడకమళ్ళ నాగమణి మరింతగా ప్రజాసేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె అందించిన సేవలు అభినందనీయమని తెలిపారు. అనంతరం మండల శాఖ తరఫున ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.ధర్మా నాయక్, ఎట్టీయూటీఎస్ జిల్లా ఆర్థిక కార్యదర్శి కొనకంచి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు అంగోతు తావుర్య, రామావత్ రాంసింగ్, రమావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

వి బిజి రాంజీ పనుల ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/చిట్యాల :నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో జరుగుతున్న వీబీజీ రాంజీ పనులను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలోని బోడగుట్ట వద్ద చేపడుతున్న కందకాల తవ్వకం పనులతో పాటు ఫారం పాండ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ పనులకు కూలీల కొరత ఉన్న నేపథ్యంలో వీబీజీ రాంజీ పథకం కింద కూలీలు అధిక సంఖ్యలో పనులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. సన్న, చిన్నకారు రైతులందరూ తమ పొలాల్లో ఫారం పాండ్ గుంతలు తవ్వించుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు.ప్రతి మేట్ రోజుకు 30 మంది కూలీలతో పనులు చేపట్టించి,నిర్దేశించిన కొలతల ప్రకారం పూర్తి చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు నిర్వహిస్తే రోజుకు రూ.308 కూలీ లభిస్తుందని వివరించారు.కూలీలందరూ పనుల పట్ల ఆసక్తి చూపుతూ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పౌర హక్కులపై అవగాహన ఉండాలి

ప్రజాపక్షం/అనంతగిరి: మండలంలోని వెంకట్రాంపురం గ్రామ నాల్గవ వార్డులో సివిల్ సప్లై రైట్స్ యాక్ట్ సందర్భంగా పౌర హక్కుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లికొండ జయరాజు, డిప్యూటి తహసిల్దార్, అనంతగిరి ఎఎస్ఐ జానిలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కుల, మత వర్గ వివక్షకు తావులేకుండా సమానత్వం, సామాజిక న్యాయం పాటించాలని తెలిపారు. పౌర హక్కులకు భంగం కలిగితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకరావాలని సూచించారు. అంతకు ముందు పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అధికారులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.



పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి


ప్రజాపక్షం/మోతె : పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వీరన్న చెప్పారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఓటు నమోదు చివరి తేది నవంబర్ 6 లోపు అర్హత కలిగిన ప్రతి పట్టభద్రులు తమ విలువైన ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలన్నారు. డిగ్రి మెమో, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ ఫోటో, మెయిల్ ఐడితో ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో అమూల్యమైన మీ ఓటును వృధా చేయవద్దన్నారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడిన సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



రైతులను ఆదుకోవాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అకాల వర్షం, ఈదురుగాలుల కారణంగా కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రాత్రి కురిసిన వర్షంతో పంటలు నేలపాలవడం దురదృష్టకరమని అన్నారు. రైతులు ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. ఎల్లనినో ప్రభావంతో వర్షాలు లేక, బోర్లు వేసి సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిన సమయంలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా నీరు అందడంతో రైతులు పంటలను కాపాడుకున్నారని తెలిపారు. ఈ పంట పొలాల పరిశీలనలో రైతులు గువ్వల రామలింగం, గువ్వల నగేష్, బంటు సతీష్, చిమ్మా ఆంజనేయులు, మల్లెబోయిన మట్టయ్య, గువ్వల శీను, బంటు ధర్మయ్య, దుండియాల శీను, గువ్వల మహేష్, వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా పేద విద్యార్థుల సమస్యలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ భరోసాతో కష్టపడి చదివి సీటు సాధించిన విద్యార్థులకు కోర్సులు పూర్తయినా కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉద్యోగాలు సాధించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో రూ.8,592 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. 2016 సంవత్సరం నుంచే బకాయిలు పెరిగిపోతున్నా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణిని కొనసాగిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డెబోయిన సతీష్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

ప్రజాపక్షం/నేరేడుచర్ల: పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలకు గుర్తింపుగా నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లాస్థాయి ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ అధ్వర్యంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సిజిఆర్) నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో శనివారం హైద్రాబాద్‌లోని ఈ పురస్కారాన్ని అందజేశారు. పాఠశాల తరుపున ఈ అవార్డును యంగ్ ఎర్త్ లీడర్స్ మెంటర్ ఎం.యాదగిరి స్వీకరించారు. పాఠశాలలో పచ్చదనం పెంపు, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల సక్రమ నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషి, అంకితభావంతోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు.





దేవాలయ అభివృద్ధికి దాతలు కృషి చేయాలి

ప్రజాపక్షం/మునగాల: దేవాలయ అభివృద్ధికి దాతలు కృషి చేయాలని దేవాలయ కమిటి చైర్మన్ పాలిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి శనివారం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేవాలయం ఎంతో అభివృద్ధి చెందుతున్నదంటే దాతల సహాయ సహకారాలతోనే జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాల్లో కన్న అన్నదానం చాలగొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, కమిటి డైరెక్టర్ ఇనుగుర్తి వీరచారి, నరాల వెంకటేశ్వరరావు, ఏనుగుల శంకర్‌రావు, షేక్ రంజాన్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి: త్వరలో జరగనున్న నల్ల గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్ని కల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకుడు రామ్ సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆప్లకేషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి, గెజిటెడ్ సంతకం చేయించి తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. పట్టభద్రులంతా స్వచ్ఛందంగా వచ్చి దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టభద్రులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిల్లా వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు అనంతు కరుణాకర్‌గౌడ్, రామ్ మధు, నరహరి, రామ్ సతీష్, పొలంపల్లి మహా ఆంజనేయులు పాల్గొన్నారు.

కంప్యూటర్లు అందజేత

ప్రజాపక్షం/ రామన్నపేట: మండల పరిధిలోని ఇంద్రపాల నగర ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ హెచ్ వై ఏ 16 లోని క్వాలిటీ వారి ఆధ్వర్యంలో శనివారం పాఠశాలకు రెండు కంప్యూటర్ లు అందచేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ గర్ధాస్ విక్రమ్, ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతి కార్యదర్శి వి. నరేందర్,సంస్థ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయు లు, మాజీ ఉపసర్పంచ్ గర్ధాస్ వెంకటేష్, మెకల నరేందర్,గర్ధాస్ శ్రీకాంత్, గర్ధాస్ సాయి పాల్గొన్నారు.




న్యాయవాదులు పట్టభద్రులు ఓటరుగా నమోదు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : న్యాయవాదులు పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైస్ చైర్మన్ షఫీఉల్లా కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా కోర్టు భవన సముదాయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవంబర్ 6వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉంది కాబట్టి న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. జిల్లా కోర్టు నందు ఓటర్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్



రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ తల్లమల్ల హసేన్, గవర్నమెంట్ ప్లీడర్ ఎండి ఫరిదుద్దీన్, దోరపల్లి రమేష్, కోణం రఘురామయ్య, సోమేశ్వరరావు, వసంత సత్యనారాయణ పిళ్లై, ఉయ్యాల నర్సింగ రావు, కాకి రాంరెడ్డి పాల్గొన్నారు.

సరళ మైసమ్మ వద్ద సాంప్రదాయ హక్కులు కల్పించాలని వినతి



ప్రజా పక్షం/సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సరళ మైసమ్మ దేవాలయం వద్ద సాంప్రదాయ హక్కులు కల్పించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు వినతి పత్రం అందజేశారు. అనాదిగా తుంబాయి తండా, కడీలబాయి తండా, రాచకొండ సంస్థాన్ నారాయణపురం రెవెన్యూ పరిధికి చెందిన గ్రామాలకు కులవృత్తిలో భాగంగా సాంప్రదాయ బొట్టు, బోనం, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం రెవెన్యూ పరిధిలో గల సంస్థాన్ నారాయణపురం మండల రెవిన్యూ పరిధిలో గల కుమ్మరులైన మాకు హక్కులు కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ స్పందిస్తూ రెవెన్యూ పరిధికి సంబంధిత దేవాదయ శాఖ, రెవిన్యూ శాఖ, అధికారులతో మాట్లాడి ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షుడు చిలువేరు బిక్షం, ప్రధాన కార్యదర్శి చిలువేరు సైదులు, కుమ్మరి హక్కుల పోరాట సమితి నాయకులు చిలివేరు అంజయ్య, సంఘం నాయకులు తెలంగాణ బిక్షం, పెంటయ్య, అంజయ్య, సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న యాదగిరిగుట్ట

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ వేద విద్వన్మహాసభలు యాదగిరిగుట్టలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ మహాసభలలో భాగంగా శనివారం వేకువజామున సుమారు 800 మంది వేదపండితులు, వేద విద్యార్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి గిరి ప్రదక్షిణను శోభాయమానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు, విద్యార్థులు ఘనంగా వేద మంత్రాలను పఠిస్తూ గిరి ప్రదక్షిణలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. వారి వేద మంత్రోచ్చారణల ధ్వనులతో యాదగిరికొండ దివ్యమైన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వేద సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణతో



పాటు భక్తులలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతోనే ఈ బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. గిరి ప్రదక్షిణలో పాల్గొన్న పండితులను, విద్యార్థులను స్థానిక భక్తులు దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ తొలగించాలని ధర్నా

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పోచంపల్లి పరిధిలోని మోడల్ కాలేజ్ వెనుక ఉన్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎబివిపి సభ్యులు, మోడల్ కాలేజ్ విద్యార్థులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. డంపింగ్ యార్డ నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కోతుల సంచారం కూడా విద్యార్థులకు సమస్యగా మారిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, డంపింగ్ యార్డును తరలించాలని కోరారు. ఈ ధర్నాలో రాష్ట్ర కన్వీనర్ సాయి కిరణ్ అధ్యక్షుడు రాయబండి సిద్ధు ,వినయ్ రామ్ చరణ్,మణికంఠ,ఓంసాయి,భరత్,హర్ష పాల్గొన్నారు.



చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపుతూ ప్రతిభ చాటాలని ట్రైనీ డిప్యూటి కలెక్టర్లు కె. అనూష, రవి తేజ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కె ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ గేమ్స్‌ను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో 8 టీములు పాల్గొన్నాయి. అనంతరం విజేతలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి, డిజిఎం రమణ రెడ్డి, ఏజిఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత, హరిత, సంజీవ్ కుమార్, నరేష్, దివ్య, సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఎస్‌పిఆర్ అరోరా పాఠశాల విద్యార్థులు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని ఎస్‌పిఆర్ అరోరా బ్రాంచ్ పాఠశాల విద్యార్థులు శనివారం అవంతీపురంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. పాఠశాల డైరెక్టర్లు నాదెండ్ల అయ్యన్న, యామిని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బి.జనార్ధన్‌రెడ్డి, బి. కరుణ ఆధ్వర్యంలో విద్యార్థులను ఆశ్రమానికి తీసుకెళ్లారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు, మిఠాయిలు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు మాట్లాడారు. విద్యార్థులు ఆశ్రమంలో ఉన్న వృద్ధుల ఇబ్బందులను, కుటుంబానికి దూరంగా వారు అనుభవించే మానసిక వేదనను ప్రత్యక్షంగా తెలుసుకున్నారని తెలిపారు. కుటుంబంలో పెద్దలు ఉంటే పిల్లలకు కలిగే భరోసా, వారి అనుభవాలు, వారు నేర్పే మంచిమాటలు నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆత్మీయ పలకరింపుతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల బృందాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు కె. శ్రీనివాస్‌రెడ్డి, డి.మోహన్‌రెడ్డి, టి.అనంతరెడ్డి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

రామానుజన్ గణిత ఒలంపియాడ్ 2026లో సత్తా చాటిన జయ



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : రామానుజన్ గణిత అకాడమి రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్‌లో జయ స్కూల్ సూర్యాపేట నుండి 94 మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు అర్హత సాధించారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. 5వ తరగతి నుండి 13 మంది విద్యార్థులు, 6వ తరగతిలో 11, 7వ తరగతిలో 17, 8వ తరగతి నందు 19, 9వ తరగతిలో 19, 10వ తరగతిలో 15 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు వివరించారు. పాఠశాలలో గణితంపై నిర్వహించే వివిధ కార్యక్రమాలు, వర్క్‌షాపులు, అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా టాలెంట్ టెస్టులలో విజయం సాధిస్తున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించారు. తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో నిరసన

ప్రజాపక్షం/గరిడేపల్లి: మోడల్ స్కూల్ జాక్ ఇచ్చిన పిలుపు మేరకు గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. 13 సంవత్సరాల క్రితం ఏర్పడిన మోడల్ స్కూల్‌లో సమస్యలు ఇంతవరకు పరిష్కారం కాలేదని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. శనివారం మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపి మాట్లాడారు. ప్రధాన సమస్యలైన మోడల్ స్కూల్‌ను విద్యాశాఖలోకి విలీనం చేసి, 010 ద్వారా వేతనాలు ఇవ్వాలని, ఇంటర్మీడియట్ బోధిస్తున్న పిజిటిలను జూనియర్ లెక్చరర్‌గా ప్రమోషన్ కల్పించి, వేతన సవరణచేయాలని, డిఎ ఏరియర్ ఇవ్వాలని, టిజిటి లకు నోషనల్ ఇవ్వాలని, చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి, సిపిఎస్ డెత్ గ్రాట్యుటి ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఉపాధ్యాయులు శైల జ, కందుల శివకృష్ణ, శ్రవణ్‌కుమార్, దామ్లా, శాంతిప్రియా, చిన బాలయ్య, మల్లిఖార్జున్‌రెడ్డి, అక్బర్, అనిల్, నవాబ్, భూలక్ష్మి పాల్గొన్నారు.





చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య నివాసంలో ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య శనివారం గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం పేదింటి ఆడ బిడ్డలకు వరం అని సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేదకు అండగా ఆడబిడ్డ లకు తోబుట్టువుగా ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పైళ్ల సత్తయ్య, జుక్కుల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సల్వాది రాములుకు సన్మానం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అటెండర్ గా పనిచేస్తున్న సల్వాది రాములు శనివారం పదవి విరమణ చేస్తున్న సంద ర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో పాటు కార్పొరేటర్లతో కలిసి ఆయనకు బోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా అటెండర్‌గా విధులు నిర్వ హిస్తూ సేవలందించిన సల్వాధి రాములు పదవి విర మణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారో గ్యాల,సుఖ సంతోషాలతో శేష జీవితం గడపాలని ఈ సందర్భంగా మేయర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్,మున్సి పల్ కమిషనర్ వంశీకృష్ణ సిబ్బంది ఉన్నారు.

కేంద్రం తీరుపై ప్రజల్లో తిరుగుబాటు

ప్రజాపక్షం/బీబీనగర్: బీజేపీ 12యేండ్ల పాలనలో ఓటు హక్కును లాగేసుకోని తమకు ఓటేసే వాళ్ళను నిర్ణ యించడమే సర్ ఉద్దేశమని సీపీఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ అన్నారు శనివారం బీబీనగర్ మండల కేంద్రంలో రేసు రామచంద్రారెడ్డి అధ్యక్షతన 'స ర్'ఉద్యమం పై జరిగిన సెమినార్ కు జహంగీర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. 18యేండ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు ఇవ్వాలనే రాజ్యాంగ నిర్ణ యాన్ని కుంటి సాకులు చెప్పి ఏకపక్షంగా ఓటు తొలగిం చడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని అన్నారు. ప్రజల్లో పెరుగుచున్న అసంతృప్తిని అణచేందుకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా కు అనుమతించక పోవడం నియంత పాలనకు నిదర్శనమన్నారు. ఈ సెమినర్ లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి బండారు శ్రవణ్ , మండల కమిటీ సభ్యులు బాలబోయిన జంగయ్య పొట్ట యాదమ్మ, పట్ట ణ కార్యదర్శి బండారు శ్రీరాములు, విద్యార్థి సంఘం మండల కార్యదర్శి లోకదాసు పవన్ పాల్గొన్నారు.



ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి



ప్రజాపక్షం/చిడూరుః చిందూరు మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివా సులు , మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం అన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యాల యంలో చందూరు మున్సిపాలిటీ పరిధిలోని కిరాణా షాపుల అసోసియేషన్ సభ్యులతో చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , కమీషనర్ మల్లేశం ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , కమీషనర్ మల్లేశం మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి ,ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగుతుందని తెలి పారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మురుగు కాలువల్లో పేరు కుపోయి పారిశుద్ధ్య సమస్యలకు కారమవుతున్నా యని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం నిషేదించబడిందని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని వ్యాపారస్తులకు సూచించారు.ప్లాస్టాక్ కవర్లకు బదులు క్లాత్ బ్యాగులు జూట్ బ్యాగులు వినియో గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపర స్తులు నారాయణ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఎన్‌హెచ్'లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్‌హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డాక్టర్ దయానంద్,డాక్టర్ రాంబాబు, మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్ డిమాండ్ చేశారు.జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేప ట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రస్తుతం ఉద్యోగులు సమ్మెలో ఉండటంతో ఈ సేవలపై ప్రభావం పడుతోందని ఇప్పటికే సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస్తుత పరిస్థితి మరింత సమస్యాత్మకంగా మారిందన్నా రు.ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ స్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోఎన్‌హెచ్ఎం ఉద్యోగులు అకౌం టెంట్ అసిస్టెంట్ కరుణాకర్, ఎంఎల్‌హెచ్‌పీ సౌమ్య, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ప్రియాంక,ల్యాబ్ టెక్నీషియన్ తరాల సురేష్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ గణేష్,ఎండీ ఖలీల్,డాక్టర్ టి.రవి,ఆడియా లజీ విభాగానికి చెందిన అనిల్,బోడుపల్లి రమేష్‌తో పాటు ఎంఎల్‌హెచ్‌పీలు ఫార్మసిస్టులు,ఏఎన్ఎం లు, ఇతర ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

దుర్వాసనతో నిండిన సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ః సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో అపరి శుభ్రత, దుర్వాసనతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎ స్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ ఆవే దన వ్యక్తం చేశారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన అనంతరం ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వందలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలు వైద్యం కోసం వస్తున్నా రని, కానీ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు లేక పోవడం, కనీస పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించక పోవడం వల్ల రోగులు మరింత ఇబ్బందులకు గుర వుతున్నారని విమర్శించారు. లేనిపక్షంలో ప్రజ లను సమీకరించి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎ స్యు జిల్లా అధ్యక్షులు భీమనపల్లి ప్రకాష్, పిఓ డబ్లు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాతా, జిల్లా నాయ కులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన, పద్మ, రహమతి, వెంకన్న పాల్గొన్నారు.

నేడు కట్టంగూరులో టిఎస్‌యుటిఎఫ్ మహాసభలు



ప్రజాపక్షం/నకిరేకల్(కట్టంగూరు): టీఎస్ యుటి ఎఫ్ ఏడవ జిల్లా మహాసభలకు కట్టంగూరు మండల కేంద్రం వేదిక అయింది.దీంతో మండల కేంద్రంలో భారీ కటౌట్లు,తోరణాలు, జెండాలతో ముస్తాబై మహాసభలకు ఆహ్వానం పలుకు తుంది.స్థానిక బిఎన్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో నేడు, రేపు మహాసభలను ఘనంగా నిర్వహించనున్నారు. జాతీయ రహదారిపై, స్థానిక ఈదులూరు రోడ్లో మహాసభలకు సంబంధించిన కటౌట్లను ఏర్పాటు చేశారు. వీధుల వెంట తోరణాలను జెండాలను కట్టి అలంకరించారు. మహాసభలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరుకానున్నారు.మహాస భలో మాజీ ఎమ్మెల్సీ ప్రొఫసర్ కె నాగేశ్వరరావు ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వనున్నారు.మహాసభలకు జిల్లా వ్యాప్తంగా టీఎస్ యుటిఎఫ్ సభ్యులు, నాయ కులు, మేధావులు పాల్గొననున్నారు. మహాసభలకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి మురళయ్య తెలి పారు.శనివారం స్థానిక ఈదులూరు క్రాస్ రోడ్ వద్ద కటౌట్లను ఆహ్వాన సంఘం నాయకులు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో కొమ్రాజు సైదులు,నరసింహమూర్తి,ఎర్రనాగుల సైదులు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు పుట్ట రాములు,దేశపాక కృష్ణ, కోశాధికారి సైదులు, రవీందర్ రెడ్డి,లక్ష్మీనారాయణ,రాజశేఖర్ ఉన్నారు.



కిసాన్ సభ 36వ మహాసభలు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ః నవంబర్ 15 నుంచి 18 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కేంద్రమైన నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐ కెఎస్) 36వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత కిసాన్ సభ కేంద్ర కమిటి సభ్యులు జూలకంటి రంగా రెడ్డి కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లాస్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. నవంబర్ 15న నల్ల గొండలోని ఎన్‌జి కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహి రంగ సభకు లక్ష లాదిగా తరలి రావాలని అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి , సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, వివిధ సంఘాల నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/చిట్యాల: వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసిపో యిందని ఆయన ఆరోపించారు.శనివారం చిట్యాల పట్టణంలోని ఉరుమడ్ల రోడ్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిరుమర్తి లింగయ్య సందర్శించారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం రాశులను పరిశీలించి, అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి,రెండో వార్డు కౌన్సిలర్ ఎస్కే షబానా అజీముద్దీన్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మల శ్రీని వాస్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో మండల ప్రతినిధులు

గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద నిర్వహించిన పరేడ్-2026కు హాజరు



ప్రజాపక్షం/చిట్యాల: సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయం తిని పురస్కరించుకుని గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద కేంద్ర ప్రభుత్వం నిర్వహిం చిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఐక్యత,సమగ్రతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాలు,జిల్లాల నుంచి వివిధ రంగాల్లో సేవలందించిన ప్రతినిధులను ఈ వేడుకలకు ఆహ్వానించడం ప్రత్యేక గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. నర్మదా నది తీరంలోని సాధు బెట్ దీవిలో నిర్వహించిన ఐక్యతా దినోత్సవ పరేడ్2026లో పాల్గొనడం మధురానుభూతిని కలిగించిందన్నారు.

ఆంగ్ల నైపుణ్యాలే భవిష్యత్తుకు పునాది

ప్రజాపక్షం/నకిరేకల్: ఆంగ్ల భాషపై పట్టు సాధించడం తోపాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించు కుంటే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకోవచ్చని తాటికల్ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపా ధ్యాయుడు ప్రజ్ఞాపురం వెంకన్న అన్నారు.ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను శనివారం తాటికల్ పాఠశాలలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు పెంచుకుని భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో గైడ్ టీచర్ మోసంగి హరీ శ్చంద్ర, ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య,డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి



ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మునిసిపల్ కార్యా లయంలో శనివారం సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, దేశంలోని వందలాది సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అఖండ భారతదేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఉక్కు మనిషి సర్ధార్ పటేల్ అని కొని యాడారు. ఈకార్యక్రమంలు మునిసిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల పాకలోని రెండు కోడెల అపహరణ




ప్రజాపక్షం/నాంపల్లి : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామ శివారులో పశువుల చోరీ ఘటన కల కలం రేపింది.మర్రిగూడ వెళ్లే మార్గంలోని వ్యవసాయ బావి వద్ద ఉన్న పశువుల పాకలో కట్టేసిన రెండు కోడెలను గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి ఎత్తుకెళ్లారు. బాధి తుడు ఆవుల శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు లాగే కోడెలను పాకలో కట్టేసి ఇంటికి వెళ్లాడు.తెల్లవారి వచ్చి చూడగా కోడెలు కనిపించలేదు.వాటి విలువ సుమారు రూ. 3 లక్షలు ఉంటుందని బాధితుడు పేర్కొ న్నాడు.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పరిసరాల్లో ఇటీవల పశు చోరీలు పెరు గుతున్నాయని,రాత్రి వేళల్లో గస్తీ పెంచి దొంగలను పట్టు కోవాలని,తన కోడెలను తిరిగి అప్పగించాలని బాధితుడు కోరుతున్నాడు.

ఉద్యోగ విరమణ

ప్రజాపక్షం/మర్రిగూడ :మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సిరాజుల్ హసన్ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రూప్ సింగ్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్క రూ ఏదో ఒక రోజు విరమణ పొందాల్సిందేనని, సిరాజుల్ హసన్ విద్యార్థులకు బోధించిన పాఠాలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయన్నారు. ఆయన కుటుంబం ఆయురారో గ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు రేణుక,హైమావతి, బాలరాజు, రమణ, కృష్ణయ్య,వేద కృష్ణారెడ్డి శాలువాలతో సత్కరించారు.

త్రిపురారంలో భారీ వర్షం..ఆందోళనలో అన్నదాతలు



ప్రజాపక్షం/త్రిపురారం : మండల వ్యాప్తంగా శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.మరికొద్ది రోజుల్లో చేతికి రావాల్సిన వరి పంట ఈదురు గాలుల ధాటికి పూర్తిగా నేలకొరిగింది.ఈ సీజన్‌లో సాగు నీరు లేకపోవడంతో రైతులు విద్యుత్ మోటార్లతో భారీగా ఖర్చు పెట్టి పంట సాగు చేశారు. దీంతో ఇప్పటికే పెట్టుబడి భారం పెరిగింది. ఇప్పుడు అకాల వర్షం,గాలులతో పంట నేలకొరగడంతో చేతికొచ్చే అవకాశం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు తీవ్రమైన మెరుపుల ధాటికి మండలంలోని బాబు సాహెబ్ పేట గ్రామంలో ఆవాసాలకు సమీ పంలో ఉన్న తాటి చెట్టుపై పిడుగు పడి మంటలు ఎగిసిపడ్డాయి.దీంతో గ్రామస్తులు తీవ్ర భయాం దోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.వర్షంతో నష్టపోయిన వరి పంటలను వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్ర స్థాయిలో అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసు కోవాలని రైతులు కోరుతున్నారు.

పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన

ప్రజాపక్షం/మునుగోడు : మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అడిషనల్ జ్యుడీషియల్ జడ్జి సిరాను తేజ విద్యా ర్థులకు సూచించారు.శనివారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మును గోడు పోలీసుల ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి ముఖ్య అతి థిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలబాలికలను లైంగిక వేధింపులు, దోపిడీ నుంచి రక్షించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమన్నారు. 2012లో అమల్లోకి వచ్చిన పోక్సో చట్టం ప్రకారం బాలలపై లైంగిక వేధింపులు,లైంగిక దాడులు,అశ్లీల ప్రయోజనాల కోసం పిల్లలను ఉపయోగించడం వంటి నేరాలకు కఠిన శిక్షలు విధించే అవకాశం ఉంటుందన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శోభన్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలప్ర సాద్, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొట్టాలలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/మర్రిగూడ : మండలంలోని కొట్టాల గ్రామపంచాయతీలో శనివారం యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శివన్నగూడ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు.సర్పంచ్ కల్లెట్ల లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు గ్రామ ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ విజయ్ సింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మూడు ముఖ్య పథకాల గురించి వివరించారు. ప్రతి ఖాతాదారుడు తప్ప నిసరిగా ఈ పథకాల్లో చేరి ప్రయోజనం పొందా లని సూచించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన 18 నుంచి 50 ఏళ్ల వారికి వర్తి స్తుంది.ఏడాదికి రూ. 430 ప్రీమియం,ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన 18 నుంచి 70 ఏళ్ల వారికి వర్తిస్తుంది ఏడాదికి రూ. 20 ప్రీమియం,అటల్ పెన్షన్ యోజన 18 నుంచి 40 ఏళ్ల వారు అర్హులు వయస్సును బట్టి నెలవారీ చందా చెల్లిస్తే 60 ఏళ్ల తర్వాత నెలవారీ పెన్షన్ లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రిషికేష్,అసిస్టెంట్ మేనేజర్ అమిత్, స్పెషల్ అసిస్టెంట్ గణేష్, నరేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వల్కి సతీష్ సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లా జూనియర్ ఎంప్లాయి మెంట్ అధికారిగా 35 సంవత్స రాల పాటు ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో వల్కి సతీష్ అందించిన సేవలు మరువలేని వని జిల్లా ఎంప్లాయిమెంట్ అధి కారి పి. సాహితీ అన్నారు. శని వారం జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో వల్కి సతీష్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుదీర్ఘ అనుభవం కలిగిన వల్కి సతీష్ తన ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారని, విధి నిర్వ హణలో అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన సేవలు ఉద్యోగులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి వల్కి సతీష్ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో సహకరిం చిన ఉన్నతాధికారులకు, సహచర ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో ఎదు రైన అనుభవాలను,సహచరులతో ఉన్న అనుబం ధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం వల్కి సతీష్,ఆయన సతీమణి రాములమ్మ దంపతు లను శాలువాలు,పూలమాలలు,జ్ఞాపికలతో ఘ నంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిమెంట్ అధికారి ఎస్.మాధవరెడ్డి,టీఏ స్టీవో నాయకులు హేమంత్ కుమార్, సీహెచ్. కృష్ణమోహన్,గద్దం గిరిధర్,వై.బాబురావు,తులసి రామ్,ఏ.శ్రీనివాస్,బోనగిరి హరిప్రసాద్,దామో దర్,వై.మహేష్ ,శివకుమార్,సతీష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

ప్రజాపక్షం/నకిరేకల్: అకాల వర్షంతో తడిసిపోయిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయా లని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారు లకు ఆదేశించారు. శనివారం నకిరేకల్ నకిరేకల్ పట్టణంలోని చీమ లగడ్డ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సంద ర్భంగా కేంద్రంలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, వర్షం వల్ల జరిగిన నష్టంపై రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ ప్రక్రి యలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. తడిసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలిం చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసి ఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదగోని కొండయ్య, పన్నాలరాఘవరెడ్డి,వంటెపాక ఏసురత్నం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక



ప్రజాపక్షం/నలగొండ టౌన్ : మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్2026/2027 కార్యక్ర మంలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ను శనివారం ఎంపిక చేసారు. ఈ ఎంపికకు వివిధ కళా శాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫసర్ కొప్పుల అంజిరెడ్డి మాట్లా డుతూ వాలంటీర్ల ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవ పట్ల ఆసక్తి, బాధ్యతాయుతమైన ప్రవర్తన వంటి అంశాలను పరిగణ నలోకి తీసుకుని ఎంపిక జరిగినట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియను పరిశీలించేందుకు జ్యూరీ సభ్యులుగా జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, సామాజికవేత్త సురేష్ గుప్తా, డాక్టర్ శశి ధర్,జి.నర్సింహ, డాక్టర్ లక్ష్మీప్రభ,జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి,ప్రోగ్రామ్ ఆఫీసర్లు రమేష్ నాయక్, షరీఫ్, ఆనంద్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులకు ఇబ్బందులు



ప్రజాపక్షం/చిట్యాల: అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్లనే తుఫాన్ వర్షాల కారణంగా ధాన్యం తడిసి పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను లు విమర్శిం చారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం నాడు రాత్రి కురిసిన వర్షాలకు తడిసి వరదలో కొట్టుకు పోయిన ధాన్యాన్ని వారు శనివారం పరిశీలించి,రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం మండలంలోని వెలి మినేడు, వట్టిమర్తి గ్రామాల్లో అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించినా ఇప్పటి వరకు ఒక్క బస్తా కూడా కాంటా వేయకపోవడం విద్దూ రంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కత్తుల లింగస్వామి,పంది నరేష్,అరూరి శంభయ్య, రైతు సంఘం నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి,ఆడపు రమేష్, సుర్కంటి పాపిరెడ్డి, నర్సిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి,గద్దం రామ కృష్ణారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండ ఎఐటీయుసి జెండా



ప్రజాపక్షం/చండూరుః దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి దోటి వెంకన్న అన్నారు. ఏఐటియుసి 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం చండూరులో ఏఐటియుసి జెండాను దోటి వెంకన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి చండూరు మండల అధ్యక్షుడు భూతరాజు దేవదాను, ఏఐటియుసి నాయకులు చందా మధు, భూతరాజు శ్రీను , కుక్కల నాగార్జున, కావలి శ్రీను, రవి, కల్లెట్ల వెంకన్న, సత్తార్ , సైదులు , నిమ్మల సత్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/డిండి; ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం డిండి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసి మండల కార్యదర్శి లింగమయ్య, మధ్యాహ్న భోజన మండల అధ్యక్షులు లక్ష్మయ్య, జిపి నాయకులు జగతయ్య, ఈదమ్మ, మనేమ్మ, లక్ష్మమ్మ, సిపోరా, ఎల్లమ్మ, వెంకటమ్మ, రాములు, సంధ్య, చోక్ల తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో శనివారం ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; కార్మిక ఉద్యమాల రథసారధి ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అన్నారు. ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద హామాలి సంఘం అధ్యక్షుడు రమావత్ బాలుతో కలిసి ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలురు వెంకటరాములు, డివిజన్ నాయకులు అలమోని మల్లయ్య, రమావత్ బోడ, చిన్న, బాలు, నాను, చందర్, సోమ్లు, పత్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నేరేడుచర్ల: ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం ఎదుట ఎఐటియుసి జెండాను ఎఐటియుసి ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిలకరాజు శ్రీను, కొమరాజు





వెంకట్, బెల్లంకొండ గోవిందు, పరికె భరత్, వాడాల భాస్కర్, వడ్డెగోని లింగయ్య, ఎస్‌కె సైదా, కాశీం, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/అనంతగిరి: కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం మండల పరిధిలోని బొజ్జగూడెం తండా లంబాడి బావిస్టేజీ వద్ద ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎఐటియుసి నాయకులు పోతురాజు సత్యనారాయణ, భూక్య కోటేశ్వరరావు, బాణోతు నాగులు, పొలంపల్లి రాఘవులు, సైదా, డ్రైవర్స్ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం: మండలలోని జనగాం, చిల్లాపురం, మహమ్మదాబాద్, సర్వేల్, గ్రామాలలో ఏఐటీయూసీ107 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు చిలివేరు అంజయ్య,ఏఐటియుసి మండల అధ్యక్షుడు పూల మోని శంకర్, పూలమోనీగిరి, శేఖర్, జనగాం శంకర్, ఏఐ



టియుసి, నాయకులు మంచాల గాలయ్య, లోడ యాదయ్య, మంచాల సైదులు, యాదమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం, ట్రాక్టర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మునుగోడు : కార్మిక హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ మండల.గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను అన్నారు . ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బస్టాండ్ వద్ద భవన నిర్మాణ కార్మిక దిమ్మె జెండాను ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షుడు చాపల శ్రీను సంఘ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలోసంఘం మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న,ప్రధాన కార్యదర్శి బెల్లం శివయ్య,వందుల చిన్న నరసింహా,ఈద రాములు, సైదులు,ఏర్ప నరసింహా,మద్ది అంజయ్య,మెడబోయిన శంకర్,చిరంజీవి,బోయపర్తి యాదయ్య పాల్గొన్నారు.

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 107వ ఆవిర్భావ దినోత్సవ



వేడుకలు శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోపగాని రాజు జెండాను ఆవిష్కరించారు. సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి, కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారు, మాటూరి మల్లయ్య, ఆరె పుష్ప, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోపగాని రాజు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : దేశ చరిత్రలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీది చెరగని స్థానమని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వారి నివాసంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫిఉల్లా, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఫరూఖ్, పాలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, బంటు చొక్కయ్య, యాట వెంకన్న, నేరేళ్ల మధు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/చిట్యాల: భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు,దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి, త్యాగాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం,విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాను పాల్గొన్నారు.





ప్రజాపక్షం/నూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రం విద్యానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో నాయకులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాపక్షం/మర్రిగూడ :మాజీ ప్రధాని ఇందిరా గాంధీ






వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద శనివారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య,ఎలిమినేటి సత్తి రెడ్డి,లప్పంగి నరసింహ,రేణుక వెంకన్న,నక్క శ్రీనివాస్,మేతరి శంకర్,జిల్లా కృష్ణ, నాయక్ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నేరేడుచర్ల: భారత మాజీ ప్రధాని ఇందిర గాంధీ 42వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ప్రజాపక్షం/అనంతగిరి: భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరగాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి వాసు నివాసం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సైదులు, కత్రం జ్ఞానేందర్‌రెడ్డి, ధారావత్ కృష్ణ, కనగాల





వీరయ్య, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాగీ నరేష్, ముత్తినేని కోటేశ్వరరావు, మట్టపల్లి రామకోటయ్య పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నకిరేకల్: భారత తొలి మహిళా ప్రధాన మంత్రి,ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతిని పట్టణంలో నిర్వహించారు. పట్టణ కూడలిలోని ఆమె విగ్రహానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు లింగాల వెంకన్న, గాదగోని కొండ య్య, పన్నాల రాఘవరెడ్డి,చెవుగొని శ్రీనివాస్ గౌడ్,కొండ వెంకన్న గౌడ్,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.







మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; దేశ సమగ్రత, సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ అని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. శనివారం భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దివంగత ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, సునీల్ రెడ్డి, నాగుల వాసు, నాయకులు అంజద్‌అలీ, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు చెందిన కమర్షియల్ స్థలం లీజుకు ప్రతిపాదనలకు ఆహ్వానం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పట్టణంలోని సాగర్ రోడ్డులో ఇషా గ్రాండ్ ఎదురుగా నూతనంగా నిర్మాణంలో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న కమర్షియల్ అవసరాలకు అనువైన ఖాళీ స్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు లీజుకు తీసుకోవడానికి ఆసక్తి గల వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఈ స్థలాన్ని వాణిజ్యపరంగా అభివృద్ధి చేసి వినియోగించుకునేందుకు ఆసక్తి గల వారు తమ ప్రతిపాదనలు సమర్పించాలని ఎస్పీ సూచించారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్థల అభివృద్ధి లీజుకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్ ఫోన్ నంబర్ 8712670169 ని సంప్రదించాలనితెలిపారు.

పదవీ విరమణ వేడుక

ప్రజాపక్షం/రామన్నపేట: ప్రజా సేవలో సుదీర్ఘకాలం పాటు నిస్వార్థంగా విధులు నిర్వర్తించి, అనేక మంది ప్రశంసలు అందుకున్న రామన్నపేట చైల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉత్తంగి వెంకటరమణ పదవీ విరమణ వేడుక పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ వీడ్కోలు, అభినందన సభకు అధికారులు, అంగన్వాడి సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఆమె సేవలను కొనియాడారు.ఈ వేడుకకు డిడబ్ల్యు ఓ సీహెచ్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వెంకటరమణ తన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ,మహిళా,శిశు సంక్షేమానికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. అనంతరం వెంకటరమణను ఘనంగా శాలువాతో సన్మానించి, భవిష్యత్తులో మంచి ఆరోగ్యం, ఆయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన సభలో డిడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది, నాలుగు మండలాల ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో పవిత్రోత్సవ శోభ

స్వామివారిని దర్శించుకున్న గవర్నర్, మంత్రి

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని శనివారం రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా, రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు అర్చకులు, దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో భాజాభజంత్రీల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రతిభావంతులైన వేద విద్యార్థులకు ప్రోత్సాహం దర్శన అనంతరం యాదగిరిగుట్ట దేవస్థానం పరిధిలో వేద విద్యను అభ్యసించి, ఇటీవలే నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి



మెరిట్ కనబరిచిన విద్యార్థులకు గవర్నర్, మంత్రి గారు ప్రత్యేకంగా సర్టిఫికెట్లను అందజేశారు. వేద సంస్కృతిని, సనాతన ధర్మాన్ని పరిరక్షించడంలో వేద విద్యార్థుల పాత్ర అభినందనీయమని ఈ సందర్భంగా గవర్నర్ కొనియాడారు. విద్యార్థులను మరింత ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన ఒక్కో విద్యార్థికి రూ. 15,000/ చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిసిల రాజ్యాధికారమే సామాజిక మార్పుకు మార్గం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బీసీలకు రాజకీయ అధికారం దక్కినప్పుడే సమాజంలో సమూల మార్పులు సాధ్యమవుతాయని బీసీ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం ఆయన చేపట్టిన పాదయాత్ర మిర్యాలగూడకు చేరుకోగా, రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు, నిధుల కేటాయింపుపై మాట్లాడారు.రాష్ట్రంలో బీసీల జనాభాకు తగిన ప్రాధాన్యం రాజకీయాల్లో దక్కడం లేదని, రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. బీసీల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఇతర అవసరాలకు మళ్లుతున్నాయని ఆరోపించారు. ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని విమర్శించారు.రెడ్డి, వెలమ సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులు జనరెడ్డి వంటి వారు పార్టీలు మారుతున్నప్పుడు, రాజకీయ అధికారం సాధించేందుకు బీసీలు పార్టీలు ఎందుకు మారకూడదని ప్రశ్నించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. కార్నర్ మీటింగ్‌లో పార్టీ కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో ఓటర్ల నమోదు చేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నియోజక వర్గంలో రికార్డు స్థాయిలో ఓటర్ల నమోదు చేయాలని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సూర్యాపేట నియోజక వర్గ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ముఖ్యంగా బిజెపి సానుభూతిపరులు, జాతీయవాదులందరిని ఎమ్మెల్సీ ఓటర్లుగా అత్యధిక సంఖ్యలో నమోదు చేయించాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ దారుణంగా పడిపోయిందన్నారు. మరోవైపు రాష్ట్రంలో



బిఆర్ఎస్ పరిస్థితి దయనీయంగా మారిందని, ఆ పార్టీని తెలంగాణలో ఇప్పుడు ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరన్నారు. అంతకు ముందు భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల్ల నరసింహ, నాయకులు అలుగుబెల్లి సైదిరెడ్డి, తాళ్ల పల్లి మధు, మాధవరపు అనిల్, పందిరి రాంరెడ్డి, పేర్వాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు.. అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: భూదాన్ పోచంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారి బి.నురేష్ అధ్యక్షతన మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు



మరియు పనుల పురోగతిపై శాఖల వారీగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. విజయ, పిఏసిఎస్ చైర్మన్ పాక మల్లేశం మండల స్థాయి అధికారులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు దురాజుపల్లికి చెందిన ముదిరెడ్డి వెంకట్ రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి స్పందించారు. వెంటనే కోహెన్స్ (సువెన్) ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దీంతో ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించి బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పఠాన్ నబీ ఖాన్, కొత్తపల్లి వెంకన్న, సయ్యద్ జావిద్, కోహెన్స్ ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

'నషా ముక్త్ భారత్' మినీ మారథాన్



ప్రజాపక్షం/ రామన్నపేట: యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు , సమాజంలో అవగాహన కల్పించేందుకు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం 'నషా ముక్త్ భారత్' కార్యక్రమం కింద మినీ మారథాన్ నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సి.జగదీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మారథాన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు అశోక్ కుమార్, అశోక్ రెడ్డి మరియు కళాశాల అధ్యాపక సిబ్బంది ప్రసూన దేవి, పున్నారావు, మాలే వెంకటరెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, నిర్మల, కవిత, రాజేశ్వరి, శ్రీకాంత్, నగేష్, కరుణ, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల క్రిస్టియన్ పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మర్రిగూడ మండల క్రిస్టియన్ పాస్టర్స్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు.నూతన మండల అధ్యక్షులుగా ఈద అబ్రహం,ఉపాధ్యక్షులు వి. డేవిడ్, కార్యదర్శి జి. కృపయ్య,జాయింట్ కార్యదర్శి ఎన్. జేమ్స్,కోశాధికారి ఇస్కిల్ల దేవిడ్,కార్యవర్గ సభ్యులు : ఆర్నాల్డ్, సిహెచ్. సమూయేల్,సలహాదారులు జోసెఫ్,ఎం. మార్కు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ కాలేబ్,ఉపాధ్యక్షులు బి. కృపాదానం,కార్యదర్శి వి.జెర్మీయా,మర్రిగూడ సేవకులు పి.ప్రకాష్,జి.ప్రకాష్,కె.అననియ పాల్,డి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శివశంకర్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/నాంపల్లి : బీసీ ఉద్యమనేత,ఆసరా ఫౌండేషన్ చైర్మన్, సంస్థాన్ నారాయణపూర్ మాజీ జెడ్పీటీసీ బొల్ల శివశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.